## క్లుప్తంగా

### వందశాతం పన్నులు వసూలు చేయాలి



మాట్లాడుతున్న ఎంపీవో సుదర్శన్

కెరమెరి: మరో మూడు రోజుల్లో ఇంటి పన్నులు వందశాతం వసూలు చేయాలని ఎంపీవో సుదర్శన్ అన్నారు. శనివారం మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో గ్రామ కార్యదర్శులు, ఈజీఎస్ టీఏలకు నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఇప్పటికీ మండలంలోని 31 గ్రామ పంచాయతీల్లో 75శాతం ఇంటి పన్నులు వసూలు చేశామన్నారు. అలాగే విద్యుత్ సౌకర్యం లేని వైకుంఠ ధామాల్లో సోలార్ లైట్లను అమర్చాలని ఆదేశించారు. ఎన్ఆర్ఈజీఎస్‌లో మంజూరైన సీసీరోడ్లను త్వరగా పూర్తి చేయాలని, నర్సరీల్లో ఉన్న మొక్కలకు ప్రతీరోజు నీరు పోయాలని తెలిపారు. ఈజీఎస్ ఏపీవో మలయ్య, ఈసీ ఐక్యా నాయక్ ఉన్నారు.

### మిషన్ భగీరథ నీరు అందించాలని వినతి

వాంకిడి: మండలంలోని ఇందిరానగర్ కాలనీలో మిషన్ భగీరథ నీళ్లు అందించాలని కోరుతూ కాలనీలోని మహిళలు శనివారం పంచాయతీ కార్యదర్శి శివకుమార్‌కు వినతిపత్రం అందజేశారు. పైప్‌లైన్ వేసి కనెక్షన్ ఇవ్వకుండా వదిలేశారని, ఇప్పటివరకు భగీరథ నీరు సరఫరా చేయలేదని, లీకేజీలతో పైప్‌లైన్ అస్తవ్యస్తంగా మారిందని పేర్కొన్నారు. వేసవిని దృష్టిలో పెట్టుకుని వెంటనే నల్లా నీరు ఇంటింటికీ అందేలా చర్యలు తీసుకోవాలని వినతిపత్రంలో కోరారు. బీఆర్ఎస్ యువ నాయకుడు దీపక్ ముండె, కాలనీ మహిళలు ఉన్నారు.

### ఆకట్టుకున్న చిత్రకళ ప్రదర్శన పోటీలు

కాగజ్‌నగర్‌రూరల్: అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని శనివారం పట్టణంలోని డిగ్రీ కళాశాలలో చిత్రకళా ప్రదర్శన పోటీలు నిర్వహించారు. ఆధునిక సమాజంలో స్త్రీ అనే అంశంపై విద్యార్థినులు గీసిన చిత్రాలు పలువురిని ఆకట్టుకున్నాయి. కళాశాల సీనియర్ అధ్యాపకులు సీహెచ్ రాజు, రాజేశ్వర్, జనార్దన్ న్యాయనిర్ణేతలుగా వ్యవహరించారు. ప్రిన్సిపాల్ డి.లక్ష్మినరసింహం, అధ్యాపకులు శారద, రోజ్‌మేరి తదితరులు పాల్గొన్నారు.

### ఉత్సాహంగా మహిళల ఆటల పోటీలు

రెబ్బెన: అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని శనివారం బెల్లంపల్లి ఏరియాలోని మాదారం టౌన్‌షిప్‌లో మహిళలకు పలు రకాల ఆటల పోటీలు నిర్వహించారు. బాల్ ఇన్ ద బాస్కెట్, త్రోబాల్, మ్యూజికల్ చైర్ వంటి పోటీల్లో మహిళలు ఉత్సాహంగా పాల్గొన్నారు. పోటీల్లో గెలుపొందిన వారికి 8న గోలేటిలో నిర్వహించే మహిళా దినోత్సవం వేడుకల్లో బహుమతులు ప్రదానం చేయనున్నట్లు ఏరియా అధికార ప్రతినిధి లక్ష్మణరావు తెలిపారు. పీఈటీ భాస్కర్, సేవా సమితి సభ్యులు ఝాన్సీ, సౌజన్య తదితరులు పాల్గొన్నారు.

### గౌడ సంఘం మండల కమిటీ ఎన్నిక

సిర్పూర్(టి): సిర్పూర్(టి) మండల గౌడ సంఘం నూతన కమిటీని శనివారం జిల్లా నాయకుల ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సిర్పూర్(టి) మండల గౌడ సంఘం అధ్యక్షుడు రామగోని శ్రీనివాస్‌గౌడ్, ఉపాధ్యక్షుడు దిండు కరుణాకర్‌గౌడ్, గౌరవ అధ్యక్షుడు బి.ప్రేమ్‌సాగర్‌గౌడ్, సలహాదారుడు తాళ్లపల్లి సత్యనారాయణగౌడ్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు నాయకులు తెలిపారు. కార్యక్రమంలో గౌడ సంఘం నాయకులు బత్తిని శ్రీనివాస్‌గౌడ్, బత్తిని మల్లేష్‌గౌడ్, మల్లికార్జున్ గౌడ్, రమేష్‌గౌడ్, తిరుపతిగౌడ్, నవీన్‌గౌడ్, ప్రసాద్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

### 'జిల్లా సదస్సు విజయవంతం చేయాలి'



పోస్టర్ ఆవిష్కరిస్తున్న బీఎస్పీ నాయకులు

కాగజ్‌నగర్‌రూరల్: పట్టణంలోని బంధన్ ఫంక్షన్‌హాల్‌లో ప్రజాసంఘాలు, రైతు సంఘాలు, బీఎస్పీ ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించే జిల్లా సదస్సును విజయవంతం చేయాలని బీఎస్పీ రాష్ట్ర కార్యదర్శి సిడాం గణపతి, తాలూకా ఇన్‌చార్జి అర్షద్ హుస్సేన్ కోరారు. ఈమేరకు శనివారం జిల్లా సదస్సు పోస్టర్ ఆవిష్కరించారు. ఉదయం 10.30 గంటల నుంచి సాయంత్రం 5గంటల వరకు సదస్సు నిర్వహించనున్నట్లు వారు పేర్కొన్నారు.

# 'భవిత'కు భవనం కరువు





- భారీ వరదలకు ధ్వంసమైన లంజన్‌వీర పాఠశాల
- ఇంటి ఆవరణ, కమ్యూనిటీ షెడ్లలో తరగతులు
- పట్టించుకోని అధికారులు



షెడ్డులో తరగతులు నిర్వహిస్తున్న దృశ్యం

వాంకిడి: జిల్లాలో జూలై, 2021లో కురిసిన భారీ వర్షాలకు లంజన్‌వీర ప్రభుత్వ పాఠశాల భవనం కొట్టుకుపోయింది. భవనం కిందిభాగంతో పాటు పాఠశాలకు సంబంధించిన రికార్డులు సైతం పూర్తిగా వరదల్లో కొట్టుకుపోయాయి. దీంతో గోడలు మాత్రమే మిగిలాయి. అప్పటి నుంచి తరగతుల నిర్వహణకు భవనం లేక విద్యార్థులు, ఉపాధ్యాయులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. జిల్లాస్థాయి అధికారులు, ప్రజాప్రతినిధులు నూతన పాఠశాల భవన నిర్మాణానికి చర్యలు తీసుకుంటామని గతంలో హామీ ఇచ్చినా నేటికీ సమస్య పరిష్కారం కాలేదు.

**తరగతుల నిర్వహణలో ఇక్కట్లు..**

లంజన్‌వీర ప్రాథమిక పాఠశాలలో 1 నుంచి 5వ తరగతి వరకు 30 మందికి పైగా విద్యార్థులు ఉండగా ఇద్దరు మహిళా ఉపాధ్యాయులు విధులు నిర్వహిస్తున్నారు. వరదలకు పాఠశాల భవనం కొట్టుకుపోవడంతో తరగతుల నిర్వహణకు తీవ్ర అవస్థలు పడుతున్నారు.మొదట్లో గ్రామ పటేల్ ఇంటి ముందు పందిరిలో తరగతులు నిర్వహించారు. అక్కడ ఇబ్బందులు తలెత్తుతుండటంతో గుడి ఆవరణలో టెంటు ఏర్పాటు చేసి బోధన కొనసాగించారు. ప్రస్తుతం గుడి పక్కన నూతనంగా ఓ రేకుల షెడ్డు నిర్మించడంతో అందులో తరగతులు నిర్వహిస్తున్నారు. పాఠశాల నిర్వహణకు గ్రామంలో ఎలాంటి ప్రభుత్వ భవనం లేకపోవడం, ప్రస్తుతం మూత్రశాలలు, మరుగుదొడ్లు అందుబాటులో లేకపోవడంతో విద్యార్థులతో పాటు ఉపాధ్యాయులు సైతం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. విద్యార్థులకు సరిపడా గదులు లేకపోవడంతో అన్ని తరగతుల పిల్లలను ఒకే దగ్గర కూర్చోబెట్టాల్సి వస్తుందని ఉపాధ్యాయులు పేర్కొంటున్నారు.

**'మన ఊరు –మన బడి'లోనూ నిరాశే..**

ప్రభుత్వ బడులను ఆధునీకరించేందుకు ప్రభుత్వం తీసుకొచ్చిన మన ఊరు –మన బడి కార్యక్రమంలో మండలంలోని 23 పాఠశాలలు ఎంపిక కాగా లంజన్‌వీర పాఠశాలకు మాత్రం చోటు దక్కలేదు. ఇప్పటికైనా అధికారులు పాఠశాల భవన నిర్మాణానికి ప్రత్యేక నిధులు కేటాయించాలని స్థానికులు కోరుతున్నారు. కాగా పాఠశాల భవన నిర్మాణానికి సంబంధించిన ప్రతిపాదనలను ఉన్నతాధికారులకు పంపినట్లు మండల అధికారులు పేర్కొంటున్నారు.

### నిధులు మంజూరు చేయాలి



నూతన భవనం నిర్మించాలని ఉన్నతాధికారులతో పాటు ప్రజాప్రతానిధుల దృష్టికి పలుమార్లు తీసుకెళ్లాం. నేటికీ సమస్యను పరిష్కరించలేదు. ప్రజాప్రతినిధులు దృష్టి సారించి పాఠశాలకు పక్కా భవనం నిర్మించేందుకు ప్రత్యేక నిధులు మంజూరయ్యేలా చర్యలు తీసుకోవాలి.

– దివాంజీ, ఉప సర్పంచ్

### అధికారులు దృష్టి సారించాలి



పాఠశాల నిర్వహణకు సరైన భవనం లేని కారణంగా విద్యార్థులు, ఉపాధ్యాయులు తీవ్ర ఇబ్బందులు పడాల్సి వస్తుంది. సౌకర్యాలు లేకపోవడంతో విద్యార్థులు చదువుపై దృష్టి నిలుపలేక పోతున్నారు. అధికారులు సమస్య పరిష్కారానికి దృష్టి సారించాలి. – రాజయ్య, స్థానికుడు

## 'అధికారిపై చర్యలు తీసుకోవాలి'



నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన తెలుపుతున్న డ్రైవర్లు

రెబ్బెన: శ్రీరాంపూర్ ఏరియాలో అకారణంగా కన్వేయన్స్ డ్రైవర్‌ను విధుల నుంచి తొలగించి మానసికంగా వేధింపులకు గురి చేస్తున్న క్వాలిటీ జీఎంపై చర్యలు తీసుకోవాలని సింగరేణి కాంట్రాక్టు కార్మిక సంఘం ఏరియా కార్యదర్శి అంబాల ఓదెలు డిమాండ్ చేశారు. కన్వేయన్స్ డ్రైవర్ అత్తరు హుస్సేన్‌ను విధుల నుంచి తొలగించడాన్ని నిరసిస్తూ ఆయనకు మద్దతుగా శనివారం కైరిగూడ ఓసీపీ కన్వేయన్స్ డ్రైవర్లు నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. సీఐటీయూ నాయకులు కృష్ణమాచారి, డ్రైవర్లు రాము, వెంకటేష్, మల్లేష్, రఘు, శ్రీనివాస్, అవినాష్, రాజేందర్ పాల్గొన్నారు.

## ఇసుక అక్రమ రవాణా అరికట్టాలని వినతి



వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

వాంకిడి: మండలంలోని వాంకిడి, ఖమాన, కనర్‌గాం గ్రామ శివారులోని చిక్లీ వాగు, భీంపూర్ బుదల్‌ఘాట్ వాగుల్లో నుంచి అక్రమంగా ఇసుకను తరలిస్తున్న అక్రమార్కులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ కేవీపీఎస్, డీవైఎఫ్ఐ నాయకులు శనివారం తహసీల్దార్ రహీముద్దీన్‌కు వినతిపత్రం అందజేశారు. వారు మాట్లాడుతూ మండలంలో విచ్చలవిడిగా ఇసుక రవాణా జరుగుతున్నా రెవెన్యూ, మైనింగ్ అధికారులు చూసీ చూడనట్లు వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి దుర్గం దినకర్, డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి గొడిసెల కార్తిక్ ఉన్నారు.

## సర్పంచ్ చెన్న సోమశేఖర్‌కు సన్మానం



సోమశేఖర్‌ను సన్మానిస్తున్న గ్రామస్తులు

రెబ్బెన: ఇటీవల నేషనల్ సర్పంచ్ సంఘం సౌత్ ఇండియా అధ్యక్షుడిగా నియమితులైన నంబాల సర్పంచ్ చెన్న సోమశేఖర్‌ను శనివారం గ్రామ పంచాయతీలోని ప్రజలు, నాయకులు ఘనంగా సన్మానించారు. శనివారం పంచాయతీ కార్యాలయంలో పూలమాలలు, శాలువాలతో ఆయనను ఘనంగా సన్మానించారు. ఉపసర్పంచ్ అశోక్, ఏఎంసీ డైరెక్టర్ మల్లేష్, నాయకులు దుర్గం శివాజీ, రత్నం వెంకటి, అడె శంకర్, గుండ రవీందర్, రాజన్న, హరీష్, దేవయ్య, ఆడప కుశన్న, గురువయ్య తదితరులు పాల్గొన్నారు.

## వేధింపులకు గురి చేస్తే షీటీంను సంప్రదించాలి



విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న షీటీం సిబ్బంది

ఆసిఫాబాద్: విద్యార్థినులు, మహిళలను వేధింపులకు గురి చేస్తే షీటీంను సంప్రదించాలని షీటీం ఇన్‌చార్జి సునీత సూచించారు. లింగాపూర్ మండల కేంద్రంలోని జెడ్పీహెచ్ఎస్ పాఠశాలలో శనివారం పాఠశాల విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. షీటీం ఇన్‌చార్జి మాట్లాడుతూ ఈవ్ టీజింగ్, సైబర్‌క్రైమ్‌లకు గురైతే వెంటనే తమను సంప్రదించాలన్నారు. పదో తరగతి పరీక్షల సమయంలో విద్యార్థినులు జాగ్రత్తగా ఉండాలని, అపరిచిత వ్యక్తులకు సెల్ నంబర్లు ఇవ్వకూడదన్నారు. విద్యార్థులకు షీటీం అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. అత్యవసర పరిస్థితుల్లో 100, 8712670564లలో సంప్రదించాలని తెలిపారు. కార్యక్రమంలో కేజీబీవీ ప్రిన్సిపాల్ సరస్వతి రాథోడ్, ప్రిన్సిపాల్ మధూకర్, షీటీం సభ్యులు స్వప్న, శ్రీలత, పీఏవో రాధ పాల్గొన్నారు.

## 'స్పీడ్ బ్రేకర్ల ఎత్తు తగ్గించాలి'



వినతిపత్రం అందజేస్తున్న కాలనీవాసులు

ఆసిఫాబాద్‌అర్బన్: జిల్లా కేంద్రంలోని ఏఆర్ హెడ్ క్వార్టర్స్, బజార్‌వాడీ, కసాబ్‌వాడీల్లో రోడ్లపై ఉన్న స్పీడ్‌బ్రేకర్ల ఎత్తు తగ్గించాలని కోరుతూ కాలనీవాసులు శనివారం గ్రామపంచాయతీ కార్యదర్శి వంశీకృష్ణకు తన కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. మాజీ వార్డుసభ్యులు షబ్బీర్, అహ్మద్‌లు మాట్లాడుతూ సీసీరోడ్లపై స్పీడ్ బ్రేకర్లు పరిమితికి మించి ఎత్తు ఉండడంతో రాత్రి సమయాల్లో తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. పట్టణంలోని పలు కాలనీల్లో మిషన్ భగీరథ పైపులైన్ల కోసం తవ్విన గుంతలను పూడ్చకపోవడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు.

## 'టీడీపీని బలోపేతం చేసేందుకు కృషి'



కరపత్రాలు పంపిణీ చేస్తున్న ఆనంద్

రెబ్బెన: రాష్ట్రంలో టీడీపీని సంస్థాగతంగా బలోపేతం చేసేందుకు కృషి చేస్తున్నామని టీడీపీ పార్లమెంట్ అధ్యక్షుడు గుల్లపల్లి ఆనంద్ అన్నారు. పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు కాసాని జ్ఞానేశ్వర్ ఆదేశాల మేరకు శనివారం రెబ్బెన మండల కేంద్రంలో ఇంటింటికీ తెలుగుదేశం పార్టీ కార్యక్రమాన్ని చేపట్టారు. కార్యక్రమంలో నియోజక వర్గ కోఆర్డినేటర్ ఆత్మారాం, మండల అధ్యక్షుడు విజయ్, టీఎన్ఎస్ఎఫ్ పార్లమెంట్ అధ్యక్షుడు సాయిరాం, ఎంపీటీసీలు శ్రీనివాస్, పోచం, నాయకులు సంతోష్, రవీందర్, రవి తదితరులు పాల్గొన్నారు.

## కబడ్డీ విజేత సుల్తాన్‌గూడ జట్టు



విజేతకు నగదు బహుమతి అందిస్తున్న ప్రజాప్రతినిధులు

కెరమెరి: మండల కేంద్రంలో శ్రీ వేంకటేశ్వర స్వామి జాతర సందర్భంగా నిర్వహించిన కబడ్డీ పోటీలు శనివారం ముగిశాయి. మండలంలోని సుల్తాన్‌గూడ టీం ప్రథమ స్థానం, రెండో స్థానంలో అంబరావుగూడ, మూడో స్థానంలో సిర్పూర్(యూ) మండలం జహర్‌గూడ జట్లు నిలిచాయి. ప్రథమ బహుమతి రూ.20,116లను ఎంపీపీ పెందోర్ మోతీరాం, ద్వితీయ బహుమతి రూ.15,116లను జెడ్పీటీసీ సెడ్మకి దుర్పతబాయి, తృతీయ బహుమతి రూ.5016లను ఆత్రం సక్కు యూత్ ఫోర్స్ అధ్యక్షుడు కుమురం భీంరావు అందించారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ కనక యాదోరావు, వైస్ ఎంపీపీ అబ్దుల్ కలాం, తదితరులు ఉన్నారు.

### అర్హులకే 'డబుల్ బెడ్‌రూం'లు ఇవ్వాలి

కాగజ్‌నగర్‌రూరల్: అర్హులైన పేదలకే డబుల్ బెడ్‌రూం ఇళ్లు ఇవ్వాలని సీపీఎం కాగజ్‌నగర్ పట్టణ కార్యదర్శి ముంజం ఆనంద్ కుమార్ డిమాండ్ చేశారు. డబుల్ బెడ్‌రూంల ఎంపికలో పారదర్శకత లేదని ఆరోపించారు. అధికార పార్టీ అండదండలతో, స్థానిక నాయకుల అనుచరులకే డబుల్ బెడ్‌రూం ఇళ్లు కేటాయించారని ఆరోపించారు. సీపీఎం పార్టీ తరపున పలుమార్లు అధికారులకు విన్నవించినా పట్టించుకోవడం లేదన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి అర్హులకు న్యాయం చేయాలని, లేనిపక్షంలో సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు.

### ఎమ్మెల్యే కోనప్ప పరామర్శ



పరామర్శిస్తున్న ఎమ్మెల్యే కోనప్ప

సిర్పూర్(టి): మండల కేంద్రంలోని డొనల్ ప్రాంతానికి చెందిన ప్రాథమిక సహకార సంఘం డైరెక్టర్ నేరెళ్ల అశోక్ తల్లి సావిత్రి మృతిచెందగా శనివారం ఎమ్మెల్యే కోనేరు కోనప్ప, మండల నాయకులు కుటుంబ సభ్యులను పరామర్శించారు. సావిత్రి మృతదేహానికి నివాళులు అర్పించి కుటుంబానికి సానుభూతి తెలిపారు. ఆయన వెంట మండల కోఆప్షన్ సభ్యుడు కిజర్‌హుస్సేన్, ఉపసర్పంచ్ తోట మహేష్, వార్డు సభ్యులు మల్కరిప్రసాద్, ఇఫాత్‌హుస్సేన్ తదితరులు ఉన్నారు.

### విద్యార్థులను సక్రమంగా పాఠశాలలకు పంపాలి

ఆసిఫాబాద్‌రూరల్: విద్యార్థులను ప్రతిరోజు పాఠశాలకు క్రమంగా పంపించాలని డీఈవో అశోక్ అన్నారు. శనివారం మండలంలోని బూర్గుడ ఉన్నత పాఠశాలలో ఎండీఎం సోషల్ ఆడిట్ ముగింపు సందర్భంగా నిర్వహించిన గ్రామసభకు ఆయన హాజరయ్యారు. సోషల్ ఆడిట్ బృందం, ఎంఈవో మనుకుమార్, హెచ్ఎం ఉదయ్‌బాబు, ఎంపీటీసీ రమేష్, ఉపసర్పంచ్ కుమార్, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

### విద్యుత్ సరఫరాలో అంతరాయం

ఆసిఫాబాద్‌అర్బన్: ఆసిఫాబాద్‌లోని సబ్‌స్టేషన్‌లో మరమ్మతుల కారణంగా ఆదివారం ఉదయం 9.30 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని ఏఈ ఫిరోజ్ ఖాన్ ఒక ప్రకటనలో తెలిపారు. ఆసిఫాబాద్‌తో పాటు అంకుషాపూర్ నుంచి మోవాడ్ వరకు గల గ్రామాల విద్యుత్ వినియోగదారులు సహకరించాలని కోరారు.

### తలసేమియా బాధితురాలికి ఆర్థిక సాయం



ఆర్థిక సాయం అందజేస్తున్న వినోద్, శ్రీనివాస్

రెబ్బెన: మండలంలోని పాశిగాం గ్రామంలో తలసేమియాతో బాధపడుతున్న చిన్నారి స్పందనకు వైద్య ఖర్చుల నిమిత్తం శనివారం దేవార వినోద్ యువసేన ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆర్థిక సాయం అందజేశారు. ట్రస్ట్ వ్యవస్థాపక అధ్యక్షుడు దేవార వినోద్, పాశిగాం సర్పంచ్ మోర్ల శ్రీనివాస్ బాధితురాలి ఇంటికెళ్లి బాలిక తల్లిదండ్రులు సంధ్య– తులసీరాంలకు రూ.20వేల ఆర్థిక సాయం అందజేశారు. దేవార వినోద్ మాట్లాడుతూ చిన్నారికి బోన్ మ్యారోకు సంబంధించిన శస్త్రచికిత్సకు రూ.20లక్షలు వరకు ఖర్చవుతుందని, దాతలు ఆదుకోవాలని కోరారు. బీఆర్ఎస్ నాయకులు విలాస్, రాజ్, యువసేన టీం సభ్యులు పాల్గొన్నారు.

## సంక్షిప్త వార్తలు

**సీసీరోడ్డు పనులు ప్రారంభం**

వాంకిడి: మండలంలోని ఖిరిడి గ్రామంలో ఉపాధిహామీ పథకం కింద రూ.9 లక్షల నిధులతో మంజూరైన సీసీరోడ్డు పనులను జెడ్పీటీసీ అజయ్‌కుమార్ ప్రారంభించారు. అయన మాట్లాడుతూ మండలంలోని 28 గ్రామపంచాయతీల్లో ఎన్ఆర్ఈజీఎస్ రూ.2 కోట్ల నిధులతో సీసీరోడ్లు నిర్మాణం చేపడుతున్నట్లు పేర్కొన్నారు. వైస్ఎంపీపీ రాజ్‌కుమార్, సర్పంచ్ గంగారాం, ఉపసర్పంచ్ సాగర్, రాజ్‌కుమార్, గ్రామస్తులు పాల్గొన్నారు.

**జీవస్వరం సువార్త స్వస్థత కూటములు**

కౌటాల: యేసు క్రీస్తు ప్రభువు చూపిన మార్గంలో భక్తులు నడవాలని ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా బిషప్ ప్రిన్స్ అంతోని అన్నారు. మండల కేంద్రంలోని ఇన్‌ఫంట్ జీసస్ ఇంగ్లీష్ మీడియం పాఠశాల ఆవరణలో రెండోరోజు శనివారం జీవస్వరం సువార్త స్వస్థత కూటములు కొనసాగాయి. ఫాదర్లు సీజో, టోమ్, బైజూ, సతీష్, ప్రవీణ్, పాల్గొన్నారు.

**ఉల్లాసంగా ఎడ్ల పందేలు**

కౌటాల: మండలంలోని మొగడ్‌దగడ్ గ్రామ శివారులో నిర్వహిస్తున్న అంతరాష్ట్ర ఎడ్ల పందేలు నాలుగోరోజు శనివారం ఉత్సాహంగా కొనసాగాయి. ఆయా గ్రామాల నుంచి రైతులు తరలివచ్చి పోటీల్లో పాల్గొన్నారు. గెలుపొందిన పోటీదారులకు బహుమతులు ప్రదానం చేశారు. వాసు పటేల్, కలీం పాషా, రుషి, మోరేశ్వర్ పాల్గొన్నారు.

**పాఠశాలల తనిఖీ**

కౌటాల: మండలంలోని తాటినగర్, మొగడ్‌దగడ్ గ్రామాల్లోని ప్రాథమిక పాఠశాలలను మండల నోడల్ అధికారి హన్మంతు తనిఖీ చేశారు. ఆయన మాట్లాడుతూ విద్యార్థుల చదివే సామర్థ్యాలపై ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ చూపాలన్నారు. ఆయన వెంట సీఆర్‌పీ రవికుమార్ ఉన్నారు.

**సీఐకి సన్మానం**

కౌటాల: కౌటాల సీఐగా బాధ్యతలు స్వీకరించిన సీఐ సాధిక్ పాషాను శనివారం ఎంపీపీ బసర్కార్ విశ్వనాథ్ శాలువాతో సన్మానించారు. సీఐ మాట్లాడుతూ శాంతి భద్రతల పరిరక్షణకు ప్రతీఒక్కరు సహకరించాలన్నారు. మండల కోఆప్షన్ సభ్యులు అజ్మత్, ఉపసర్పంచ్ తిరుపతి, పార్టీ మండల యూత్ అధ్యక్షుడు రవీందర్‌గౌడ్, నాయకులు మధుకర్, శ్రీనివాస్, అశోక్, సంతోష్, రాంచందర్ పాల్గొన్నారు.

**నీరు లీకేజీ లేకుండా చూడాలి**

ఆసిఫాబాద్‌రూరల్: భగీరథ పైప్‌లైన్ నుంచి లీకేజీలు లేకుండా చర్యలు తీసుకోవాలని ఎంపీపీ మల్లికార్జున్ అన్నారు. శనివారం మండలంలోని బూర్గుడ గ్రామంలో ఎస్సీ కాలనీలో భగీరథ నీరు రోడ్డుపై పారుతుండడంతో పరిశీలించారు. కాలనీవాసులు ఇబ్బందులు పడకుండా తక్షణమే చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఎంపీవో ప్రసాద్, ఎంపీటీసీ రమేష్, జేఈ శైలేందర్, రాంకిరణ్, ఉపసర్పంచ్ కుమార్ పాల్గొన్నారు.

**గౌడ మహాసభలు విజయవంతం చేయండి**

కాగజ్‌నగర్‌రూరల్: పట్టణంలోని పటేల్ గార్డెన్‌లో ఆదివారం జరుగనున్న గౌడ జనహక్కుల పోరాట సమితి మోకుదెబ్బ రెండో జిల్లా మహాసభలను విజయవంతం చేయాలని సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కోండ్ర జగ్గాగౌడ్, కౌన్సెలర్ నవీన్‌గౌడ్, మాజీ కౌన్సెలర్ రాజాగౌడ్, సునీల్‌గౌడ్ తెలిపారు.

కౌటాల: గౌడ, కల్లు గీత కార్మికుల హక్కుల సాధనకు నిర్వహిస్తున్న చలో కాగజ్‌నగర్ సభను విజయవంతం చేయాలని మోకుదెబ్బ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కేసరి ఆంజనేయులు గౌడ్ శనివారం తెలిపారు.

**'సదస్సు విజయవంతం చేయండి'**

తిర్యాణి: 'వెంటిలేటర్‌పై ప్రజాస్వామ్యం' అనే అంశంపై ఆదివారం మంచిర్యాల జిల్లా కేంద్రంలోని చార్వాకహాల్‌లో నిర్వహించే సదస్సును విజయవంతం చేయాలని సామాజిక కార్యకర్త శ్రీమన్నారయణ పేర్కొన్నారు. శనివారం మండల కేంద్రంలో ఆయన విలేకర్లతో మాట్లాడుతూ ప్రభుత్వంలో, పాలనలో, ప్రజలందరికి సమాన భాగస్వామ్యం కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ముఖ్య వక్తలుగా సుప్రీంకోర్టు సీనియర్ న్యాయవాది నిరూప్, సీనియర్ జర్నలిస్టు పాశం యాదగిరి హాజరుకానున్నారని తెలిపారు.

**ప్రశాంతంగా నైతిక విద్య పరీక్ష**

కౌటాల: కౌటాల ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శనివారం ఇంటర్ విద్యార్థులకు నిర్వహించిన నైతికత, మానవ విలువల పరీక్ష ప్రశాంతంగా ముగిసిందని కళాశాల ప్రిన్సిపాల్ స్వరూప తెలిపారు. ఇంటర్ మొదటి సంవత్సరం జనరల్ గ్రూప్‌లో 168 మంది విద్యార్థులకు 157 మంది హాజరయ్యారని, వొకేషనల్ గ్రూప్ విద్యార్థులు 147 మందికి 139 మంది హాజరైనట్లు తెలిపారు.

**'గడపగడపకు బీఎస్పీ'**

కెరమెరి: రూపాయి ఇవ్వండి.. బీఎస్పీకి ఓటు వేయండని ఆ పార్టీ ఆసిఫాబాద్ నియోజకవర్గ ఇన్‌చార్జి కనక ప్రభాకర్ అన్నారు. శనివారం మండలంలోని సావర్‌ఖెడా, శివగూడ గ్రామంలో గడపగడపకు బీఎస్పీ కార్యక్రమాన్ని చేపట్టారు. మండలాధ్యక్షుడు భీంరావు, ప్రధాన కార్యదర్శి కనక మనోహర్, నాయకులు భీంరావు, శ్రీనివాస్ ఉన్నారు.

## చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి



మాట్లాడుతున్న సివిల్‌కోర్టు న్యాయమూర్తి పి.రవి

కౌటాల: దేశ చట్టాలపై ప్రతీ ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని సిర్పూర్(టి) సివిల్ కోర్టు న్యాయమూర్తి పి.రవి అన్నారు. శనివారం మండల కేంద్రంలోని కస్తూర్బాగాంధీ బాలికల పాఠశాలలో న్యాయ విజ్ఞాన సదస్సు కార్యక్రమం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నత చదువులు చదవాలన్నారు. సీఐ సాధిక్‌పాషా, న్యాయవాదులు కిశోర్, గణపతి, కల్యాణ్ తదితరులు పాల్గొన్నారు.